# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, జనవరి 23, 2026 | పేజీలు: 8


పోలీసు ఉద్యోగం అనేది వృత్తి మాత్రమే కాదు..

# అది బాధ్యత

- వార్షిక తనిఖీల్లో బాగంగా ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ
- రికార్డుల నిర్వహణ, గ్రేవ్ కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర




2 లో

భక్తిశ్రద్ధలతో ధ్వజరోహణం, ఘనంగా

# స్వామి వారి ఎదుర్కోలు



మెండోరా: జనవరి/22 (ప్రజా జ్యోతి)
మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 12 వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం ధ్వజారోహణ , ఎదురుకోలు కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ రెండు కార్యక్రమాలు హిందూ దేవాలయ ఉత్సవాలలో ముఖ్య ఘట్టాలు అని కొనియాడాడు.
ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ముక్కోటి దేవతలను ఆహ్వానించి స్వామివారి




-మిగతా 2లో..

బోధన్ గురుకుల ఘటనలో

# అనూహ్య మలుపు

ఇంగ్లీష్ టీచర్ రజిని రాజీనామా!
విచారణ వేళ ఆకస్మిక నిర్ణయం
శాఖాపరమైన చర్యల నుంచి
తప్పించుకునే ఎత్తుగడనా?

2 లో




# పాఠశాలల నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు.

## బోధన్‌లో పాఠశాల బస్సు ప్రమాదం కలకలం.

బోధన్ జనవరి 22 (ప్రజాజ్యోతి)
పాఠశాల యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరే విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని బోధన్ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం బోధన్ పట్టణ పరిధిలోని ఓ పాఠశాల బస్సు ప్రమాదానికి గురికావడం తీవ్ర కలకలాన్ని రేపింది. అదృష్టవశాత్తూ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా సురక్షితంగా బయటపడటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ఘటనతో పాఠశాల బస్సుల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోడ్డు భద్రతా నిబంధనలను

-మిగతా 2లో..



పోలీసు ఉద్యోగం అనేది వృత్తి మాత్రమే కాదు..

# అది బాధ్యత

కామారెడ్డి ప్రతినిధి జనవరి 22. (ప్రజాజ్యోతి)

వార్షిక తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, బుధవారం ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. తదుపరి సర్కిల్ కార్యాలయ రికార్డుల నిర్వహణ, ఆవరణ పరిశుభ్రతను నిశితంగా పరిశీలించిన ఎస్పీ దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల ప్రగతిని సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్?లో ఉండకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్?లో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది బాధ్యత మరియు సేవా భావంతో కూడుకున్నదని అన్నారు. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్?లను తరచూ సందర్శించి కేసుల పురోగతిని సమీక్షిస్తూ ఎస్సైల్?లకు ఎప్పటికప్పుడు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులను కోరారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుపుతూ, సర్కిల్ పరిధిలోని కేడీ (కేడీ), సస్పెక్ట్ మరియు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు చోటుచేసుకునే ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్"గా గుర్తించి భద్రతను బలపరచాలని, నేరాల నిరోధానికి మరియు ఛేదనకు సిసి (సి సి) కెమెరాల వినియోగాన్ని మరింత



విస్తృతం చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి, అక్కడ ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు మరియు సూచిక బోర్డులు వంటి ముందస్తు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజల నుండి 'డయల్ 100' కాల్ అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూకోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24ఇ7 గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి కి సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్?లను తరచూ తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత సత్వర సేవలు అందించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రాజారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసముందర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఊరేగింపు



కమ్మర్ పల్లి,జనవరి 22,

ప్రజా జ్యోతి. కమ్మర్?పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి దశమ వారోత్సవాలను గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో తలపై బోనాలు మోసుకుంటూ, డప్పులు,చప్పట్ల నడుమ పోతరాజులు,శివ సత్తులు ఉత్సవ భరిత విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి, ఊరేగింపులో గ్రామ వీధులన్నీ భక్తుల నామస్మరణతో మార్మోగాయి. పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించగా, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముదిరాజు సంఘ సభ్యులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పెద్దమ్మ తల్లి కృపతో గ్రామానికి శాంతి సౌభాగ్యాలు కలగాలని ముదిరాజ్ సంఘం భక్తులు ఆకాంక్షించారు.

బోధన్ గురుకుల ఘటనలో

# అనూహ్య మలుపు

బోధన్ జనవరి 22 (ప్రజాజ్యోతి)

బోధన్ – ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులను మానసిక వేధింపులకు గురిచేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు రజని అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. తనపై విచారణ జరుగుతున్న తరుణంలోనే ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేస్తూ గురువారం లేఖ సమర్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఏకవాక్యంతో రాజీనామా లేఖ..

విద్యార్థినుల ఆందోళనతో రంగంలోకి దిగిన అధికారులు విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని సంకేతాలు అందడంతో, టీచర్ రజని తన స్వదస్తూరితో రాసిన రాజీనామా లేఖను అధికారులకు అందించారు. ఎటువంటి సుదీర్ఘ వివరణలు లేకుండా, కేవలం 'ఏక వాక్య' పద్ధతిలో ఐ రిజైన్ ద జాబ్.. యాక్సెప్ట్ మై రెసిగ్నేషన్ అంటూ ఆమె రాజీనామా సమర్పించడం గమనార్హం.

రాజీనామా వెనుక అసలు వ్యూహం వేరే ఉండొచ్చని, చర్యల నుండి ఉపశమనం కోసం రాజీనామా అంశం తెర పైకి తెచ్చి ఉండొచ్చని అంటున్నారు. అలాగే శాఖాపరమైన విచారణల నుంచి బయటపడవచ్చనే ఎత్తుగడ కావచ్చనే వాళ్ళు లేకపోలేదు.

విద్యార్థినుల తల్లితండ్రులు మాత్రం ఇది కేవలం తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నమని, విద్యార్థుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు ఆడుతున్న 'రాజీనామా డ్రామా' అని విమర్శిస్తున్నారు.

ఉన్నతాధికారి నిర్ణయంపైనే సర్వత్రా ఆసక్తి:

టీచర్ రజనికి సదరు గురుకుల విభాగానికి చెందిన ఒక ఉన్నతాధికారి అండదండలు ఉన్నట్లు మొదటి నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఆ అధికారి ఈ రాజీనామాను వెంటనే ఆమోదిస్తారా? లేక పెండింగ్?లో పెట్టి కాలయాపన చేస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆయన తీసుకునే నిర్ణయమే ఇది డ్రామానా లేక చేసిన ఆత్మ ప్రభోనుసారం చేసిందానే విషయం తేలనుంది.

పెండింగ్ ఆలోచనేనా?

ఒకవేళ రాజీనామాను పెండింగ్?లో పెట్టి, ఆ తర్వాత లోపాయికారీగా దానిని తిరస్కరిస్తే.. అది విద్యార్థులను మోసం చేయడమే అవుతుందని, శాఖాపరమైన చర్యల నుండి ఆమెను కాపాడే కుట్రగానే భావించాల్సి ఉంటుందని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

చివరగా ఏం జరిగేనో:

తప్పు చేసిన వారు రాజీనామా పేరుతో తప్పించుకుంటారా? లేక విచారణ పూర్తి చేసి బాధ్యులను శిక్షిస్తారా? అన్నది ఇప్పుడు ఉన్నతాధికారుల చేతుల్లోనే ఉంది. రేపు సెక్రటరీ పర్యటన అనంతరం ఈ వ్యవహారంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పాఠశాలల నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు.

పాటించకపోవడం, అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడపడం, అవసరమైన పత్రాలు లేకుండానే వాహనాలను రోడ్లపైకి దించడం వంటి అంశాలే ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని పాఠశాలల బస్సులకు సరైన ఫిట్?నెస్ పరీక్షలు నిర్వహించకుండానే అధికారులు అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల ప్రాణాల కంటే నిర్లక్ష్యమే పెద్దదా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే కాకుండా, బోధన్ పట్టణంలో ఓ పాఠశాల భవనం ఇంకా నిర్మాణ దశలో ఉండగానే అక్కడే తరగతులు నిర్వహించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసురక్షిత పరిస్థితుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి బోధన కొనసాగించడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించాల్సిన మండల విద్యాశాఖ అధికారులు మౌనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. విద్య అనేది భద్రత, క్రమశిక్షణ, బాధ్యతను నేర్పాల్సిన వ్యవస్థ. అలాంటి విద్యాసంస్థలే నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తే సమాజ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలలపై కఠిన తనిఖీలు చేపట్టి, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణం, ఘనంగా స్వామి వారి ఎదుర్కోలు

ఆగమనాన్ని సూచిస్తుంది ఇది బ్రహ్మోత్సవాలకు ప్రారంభ సూచిక, దీనితో ఉత్సవాలు అధికారికంగా మొదలవుతాయి.

ఆలయ ధ్వజస్తంభం పై పవిత్ర ధ్వజం గరుడ పటం ఎగురవేయడం ద్వారా, దేవతలు, భక్తుల సమక్షంలో స్వామివారి ఉత్సవాలు జరుగుతాయని వేదాలు చెబుతాయి. ఈ గరుడ పటం ఎగరవేసిన తర్వాత సంతానం లేని వారికి గరుడ ప్రసాదాన్ని అందించడం జరిగింది.

ఎదురుకోలు ఉత్సవం

ధ్వజారోహణ తరువాత, స్వామివారు, అమ్మవారు వేర్వేరుగా పల్లకిలో ఊరేగి, ఒకరికొకరు ఎదురుపడే ఘట్టమే ఎదురుకోలు.

ఇది కళ్యాణ మహోత్సవానికి ముందు జరిగే సంబరం. స్వామి, అమ్మవార్ల ఎదురు సన్నాహోత్సవం కనులపండుగా జరిగింది. మెండోరా గ్రామంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకార సేవలు నిర్వహించి శోభాయాత్రగా వేరువేరు పల్లకిలలో స్వామివారిని అమ్మవారిని ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఎదురుకోలు వేడుకలో పాత్రులయ్యారు.

సంబంధం

ధ్వజారోహణ తర్వాత జరిగే ఉత్సవాలలో ఎదురుకోలు ఒక ప్రధాన ఘట్టం, ఇది బ్రహ్మోత్సవాల సందడిని పెంచి, కళ్యాణ మహోత్సవానికి రంగం సిద్ధం చేస్తుంది.

నేడు జరగబోయే కళ్యాణానికి మెండోరా గ్రామ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున స్వామివారి కళ్యాణ మహోత్సవానికి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వేచి చూస్తున్నారు.

# ఆటపాటలతో రోడ్డు భద్రత, డ్రగ్స్‌పై అవగాహన

**రాజంపేట జనవరి 22 (ప్రజా జ్యోతి)**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి డీపీఆర్?ఓ గారి ఆధ్వర్యంలో గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గం, రాజంపేట మండలం అన్నారం గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కామారెడ్డి జిల్లా బృందం ఆటపాటల ద్వారా రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, వాటి బారిన పడకుండా ఉండాల్సిన అవసరాన్ని కళారూపాల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవిందర్, ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంనివాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు రమేష్ రావు, మహేందర్, నాగరాజు, సవిత, పోశెట్టి, రాము, తిరుపతి, కాశీరామ్,



లక్ష్మీనారాయణ, నరేష్, శిల్ప, దివ్య, లత తదితరులు తమ ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజలలో చైతన్యం పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# చెన్నాపూర్‌లో కళ్యాణ లక్ష్మీ--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు: ఎమ్మెల్యే మదన్ మోహన్

**గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో గురువారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే మదన్ మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు.గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్?రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి, తొలి విడతలో 3,500కు పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో వచ్చే ఏప్రిల్ నెలలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.అదేవిధంగా చెన్నాపూర్ ప్రభుత్వ పాఠశాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, త్వరలో పనులు



ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. చెన్నాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, సర్పంచ్ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర వార్షికోత్సవ శోభయాత్రలో బీజేపీ నేత పైడి ఎల్లారెడ్డి





### చద్మల్ తాండలో భక్తుల సందడి

**గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

అయోధ్య రామమందిరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గాంధారి మండలంలోని చద్మల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి సుమారు ఐదు వేల మంది భక్తులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, ఐదు వందల సంవత్సరాలుగా భారతదేశ ప్రజల చిరకాల వాంఛ అయిన అయోధ్య రామమందిర నిర్మాణం సాకారం కావడం దేశానికి గర్వకారణమన్నారు. చద్మల్ తాండ యువకుల కోరిక మేరకు గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం చద్మల్ గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఆయన, స్వామి మాల ధరించిన భక్తులకు వసతి ఇబ్బందులు ఉన్నాయని తెలియజేయడంతో వెంటనే స్పందించి భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.5 లక్షల వ్యయంతో షెడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పైడి ఎల్లారెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూధన్, బూత్ అధ్యక్షుడు రమేష్, జిల్లా నాయకులు గంగా రెడ్డి, సర్పంచ్ బస్సి దేవి సింగ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

**డా. సంతోష్ గౌడ్**



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 22**

బీబీపేట మండలంలో గల గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. సంతోష్ మాట్లాడుతూ ఇట్టి గ్రంథాలయం లోని అన్ని రకాల  పుస్తకాలను ఉపయోగించుకొని యువత మరెందరో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుచూన్నారు.ఇట్టి కార్యక్రమంలో డా.సంతోష్ గౌడ్, పోసు శివకుమార్, శ్రీకాంత్,రాజు, ఫణి భూషణ్, రఘు, భరత్ తదితరులు ఉన్నారు

# దోమకొండలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం స్థల సర్వే..

**– దోమకొండ 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం నిర్మాణం అనుమతులు అందించాలి..**



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 22, (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా డీసీహెచ్?ఎస్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలో నిర్మించనున్న50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం గురువారం స్థల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్, మండల వి.రెవెన్యూ అధికారులు సహా ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.ఆసుపత్రి డిఈ అరవింద్ హాజరై నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించారు. భవిష్యత్?లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్?తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 22**

బీబీపేట మండలంలోనీ యాడవరం గ్రామంలో త్రాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం  గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామంలో 10వ వార్డులో ఉన్న త్రాగు నీటి సమస్య పరిష్కారానికి బోరు లో మోటారు బిగించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న త్రాగు నీటి సమస్య ఎక్కడ ఉన్నా తమకు తెలిపితే వెంటనే స్పందించి అట్టి సమస్యను పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, వార్డు సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి, ఈ ఓ భరత్ మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# తండా అభివృద్ధిపై తహసీల్దార్‌తో సుదీర్ఘ చర్చ

## కామారెడ్డి తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్యాసం పల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్




**కామారెడ్డి రూరల్ జనవరి 22 ప్రజాజ్యోతి**

కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి తండా సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ముందడుగు వేశారు. ఈ క్రమంలో ఆయన గురువారం కామారెడ్డి తహసీల్దార్?ను మర్యాదపూర్వకంగా కలుసుకుని తండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తండా గ్రామానికి సంబంధించిన భూ సమస్యలు, పట్టాలు, ధరణి సంబంధిత ఇబ్బందులు, రైతులకు ఎదురవుతున్న ఇన్పుట్ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, అలాగే గ్రామంలో మౌలిక వసతుల కల్పనపై సర్పంచ్ విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా నిరుపేద గిరిజన కుటుంబాలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

తండాలో రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి రెవెన్యూ శాఖ సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ భూక్య శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన తహసీల్దార్, క్యాసం పల్లి తండా సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను అందజేయాలని సూచించారు.

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ భూక్య శ్రీనివాస్ చొరవను గ్రామస్తులు అభినందిస్తున్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ తండా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారూ

# పోతంగల్ కలాన్‌లో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం

## విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ







**గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు కీలకమైన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని "బ్రింగ్ బ్యాక్ ద బీట్" మరియు "హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్" స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ ముఖ్య వక్తగా పాల్గొని, సీపీఆర్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. గుండె ఆగిపోయిన సందర్భాలు, ప్రమాదాలు, విద్యుత్ షాక్, మునిగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో స్పష్టంగా వివరించారు. అలాగే ఏయే పరిస్థితుల్లో సీపీఆర్ చేయాలి, ఎప్పుడు చేయకూడదు, ఎలా చేయాలి అనే అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా సీపీఆర్ చేయించి ప్రాయోగిక శిక్షణ అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్తులో అత్యవసర పరిస్థితుల్లో ఇతరుల ప్రాణాలను కాపాడగల సామర్థ్యం పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, విద్యతో పాటు ప్రాణరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్, భిక్షపతి, సుధాకర్, భాస్కర్ రావు, భాశెట్టి, రవికుమార్, దేవికరాణి, నాగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ విలువైన అవగాహన కార్యక్రమానికి సహకరించిన స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.



## గౌరారంలో రామమందిర వార్షికోత్సవ వేడుకలకు హాజరైన బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి తానాజీ రావు

**గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

అయోధ్య శ్రీ రామమందిర నిర్మాణానికి రెండేళ్లు పూర్తైన శుభ సందర్భంగా గురువారం గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గాంధారి బీఆర్?ఎస్ మాజీ జడ్పీటీసీ తానాజీ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనీల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఫారుక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, సీనియర్ నాయకులు రోడోళ్ళ గంగాధర్, ప్రకాష్ గౌడ్, వంజరి సంతోష్, బొల్లారం నారాయణ, బాగోతుల్ల రమేష్, మాజీ డైరెక్టర్ డోళ్ళు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్నాయి మాజీ ఎమ్మెల్యేలు



**కామారెడ్డి టౌన్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్నాయని బీఆర?స్ మాజీ ఎమ్మెల్యేలు , సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రజా ప్రభుత్వం పేరుతో అరాచకాలు సృష్టిస్తూ సమాజాన్ని విడదీసే విధంగా సీఎం మాటలు ఉన్నాయన్నారు. ఈనెల 18న ఖమ్మంలో టీడీపీని కేసీఆర్ లేకుండా చేశాడని, రాష్ట్రం మొత్తంలో బీఆర?స్ పార్టీ గద్దెలను కూల్చాలని మాట్లాడడం చూస్తే సీఎం ఎంత అసహనంతో ఉన్నాడో అర్థం అవుతుందన్నారు. బీఆర?స్?పై మాట్లాడే అర్హత సీఎంకు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప పోరాట యోధుడు, రాష్ట్ర మొదటి సీఎం కేసీఆర్ మీద రెండేళ్లుగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ప్రజాపాలన ప్రభుత్వమని చెప్తూ ప్రజా వ్యతిరేక పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా టిఆర?స్ పార్టీ ముజ్బుద్దిన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 150 దరఖాస్తులు దాఖలయ్యాయి

**కామారెడ్డి టౌన్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల పోటీ చేయడానికి అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించారు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆశవాపుల సంఖ్య భారీగా పెరిగింది. 19వ తేదీ నుండి 21 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు. పోటీదారుల నుంచి దరఖాస్తులు సుమారు 150 నుంచి 160 దరఖాస్తులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఒక్కొక్క వార్డు నుంచి సుమారుగా మూడు నుంచి నాలుగు దరఖాస్తులు వచ్చాయి, ఎన్నికల పోటీ చేయడానికి మరి బీఫామ్ ఎవరికి వరిస్తుందో చూడాల్సి ఉంది.

## సిఐటియు యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు

**కామారెడ్డి టౌన్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

గురువారం కామారెడ్డి జిల్లా లోని రాహుల్ బీడీ కంపెనీ దీపక్ బీడీ కంపెనీప్యాకర్స్ 11 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కరోల్ల సత్యం సమక్షంలో సిఐటియు లో చేరడం జరిగింది .గత కొన్ని సంవత్సరాలుగా యజమాన్యం అనేక ఇబ్బందులు పెట్టిన ఎవరు పట్టించుకోక సమస్యని చెప్పినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్తూ దాటివేయడం వలన కార్మికులు సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్యాకర్స్ ఎండి ఖదీర్ బాలకిషన్ జగదీష్ జీవన్ నర్సింలు శ్రీనివాస్ స్వామి మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు.



# చెన్నాపూర్‌లో భూభారతి చట్టం కింద భూముల రీసర్వే

పైలట్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం: ఎమ్మెల్యే మదన్ మోహన్






**గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో భూభారతి చట్టం కింద చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్?గా చెన్నాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి, గ్రామ పరిధిలోని మొత్తం 506 ఎకరాల భూములను రీసర్వే చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించి గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడంతో పాటు, నిజమైన భూ యజమానుల పేర్లను అధికారికంగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అమలుతో అనేక మంది రైతులు భూములు కోల్పోయారని విమర్శించారు. తప్పుడు సర్వే నంబర్ల కారణంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేని పరిస్థితులు నెలకున్నాయని పేర్కొన్నారు. భూముల సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎంఆర? కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని తెలిపారు. ధరణి వ్యవస్థలోని లోపాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల భూ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించినట్లు చెప్పారు. దీనికి స్పందించిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతుల భూములను రీసర్వే చేయాలని నిర్ణయించడంతో, పైలట్ ప్రాజెక్ట్?గా చెన్నాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కీలక నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు,సర్పంచ్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి వార్డులు అభివృద్ధికి సాధ్యం

- మున్సిపల్ 7వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే
- పలు సంఘాల భావన అభివృద్ధి కోసం నిధులు మంజూరు.





**ఎల్లారెడ్డి, జనవరి- 22 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులు అభివృద్ధికి సాధ్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడవ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ముధిరాజ్ సంఘం భవన అభివృద్ధి కోసం రూ.5 లక్షలు, బ్రాహ్మణ సంఘం, ఆర్య కటికె సంఘం, గంగపుత్ర కమ్యూనిటీ సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.3 లక్షల చొప్పున నిధులు మంజూరు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలను తెలుసుకొని, చేపడుతున్న పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా 7వ వార్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించి, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని, పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్తోందని తెలిపారు. ముఖ్యంగా బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎల్లారెడ్డి పట్టణ సర్వతోముఖాభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాలభైరవ ఆలయ కమిటీ చైర్మన్ చింతల శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, గయాజుద్దీన్, కురుమ సాయిబాబా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## దుర్గం సొసైటీ, ఎరువుల దుకాణాల తనిఖీ

**పంటల పరిశీలనలో రైతులకు తగు సూచనలు**

గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలో గురువారం రోజు మండల వ్యవసాయ అధికారి రాజలింగం దుర్గం సొసైటీతో పాటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా ఎరువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్?తో కలిసి గుజ్జుల్, బంగారువాడి శివారు ప్రాంతాలలో వరి, జొన్న పంటలను పరిశీలించారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ఒక ఎకరానికి క్లోరంట్రానిలిప్రోల్ గుళికలు 4 కిలోలు వాడాలని, అలాగే బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు నివారణకు ఒక ఎకరానికి ప్రోపికోనజోల్ 200 గ్రాములు వాడాలని రైతులకు సూచించారు. జొన్న పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు ఒక ఎకరానికి థయోమెథాక్సిన్ 80 గ్రాములు వాడాలని తెలిపారు. ఈ పరిశీలనలో రైతులు పాల్గొన్నారు.



## మూగ జీవులపై విష ప్రయోగమా

- వందలాది శునకాలను మందు పెట్టి చంపిన వైనం
- 45 కోతులపై విషప్రయోగం



**భిక్కనూరు, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో ఇటీవలే మాచారెడ్డి మండలంలో ఆహారంలో విషం పెట్టి వందలాది వీధీ కుక్కలను చంపిన వైనం మరవకముందే, భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామ లో 45 కోతులకు విష ప్రయోగం చేయడం తో స్థానికులు, గ్రామ సర్పంచ్ గమనించి అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వెంటనే స్పందించి, వన్యప్రాణి సంరక్షణ వైద్యాధికారులకు తెలుపగా, వెంటనే వైద్య సిబ్బంది స్పందించి కోతులకు చికిత్సలు అందించడంతో 30 కోతులను కాపాడడం జరిగిందని సమాచారం. ఇటువంటి అమానవీర సంఘటనలు జరగకుండా ఉండడం కోసం అటవీశాఖ సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## త్రాగునీటి ఇక్కట్లకు చెక్



**భిక్కనూరు,జనవరి 22 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున గడి మైసమ్మ వద్ద ఉన్న పాత బోరుబావిలో ప్రెస్సింగ్ చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎక్కడ కూడా మంచినీటి కొరత లేకుండా ఉండే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టుగా గ్రామ సర్పంచ్ కోడూరు సాయిగౌడ్, ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర పరీక్షలు

**భిక్కనూరు, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్, ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అవసరం ఉన్నవారికి కంటి పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేయడం జరిగింది అవసరం ఉన్నవారికి ఆపరేషన్ నిమిత్తం కామారెడ్డి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేటి యువతకు ఆదర్శమవుతున్న డా.శివ ముదిరాజ్

– డా.పోలంసైదులు,డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ




రామారెడ్డి జనవరి 22 (ప్రజా జ్యోతి)
సామాజికసేవే లక్ష్యంగా చేసుకొని రాజ్యాంగాన్ని అనుసరిస్తూ సామాజికన్యాయం కోసం ఉద్యమపంథాను ఎన్నుకోని తనదైనశైలిలో అహర్నిశలు పాటుపడుతున్న మేధావిగా పేరుగాంచిన డా.వై శివ ముదిరాజ్ నేటి యువతకు మార్గదర్శంగా నిలుస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. సమాజాన్ని తన కుటుంబంగా మార్చుకున్న ఇతను పేద,బడుగు,బలహీన వర్గాలను కుటుంబ సభ్యులుగా భావించి,వారికీ రాజ్యాంగపరంగా దక్కాల్సిన సామాజిక న్యాయం,హక్కులు,సమానత్వం,అభివృద్ధియే లక్ష్యంగా శపథం పూనుకొని,తనజాతిని బానిసత్వం నుంచి పూర్తిగా విముక్తిచేయడమే సంకల్పంగా భావిస్తూ,పేదరికం,ఆకలి,అన్యాయాల గొలుసులను తెంచడంకోసం తన పోరాటం కొనసాగిస్తూ,రాష్ట్ర పునఃనిర్మాణంలో నా జాతిని భాగస్వామ్యులను చేయడమే జీవితలక్ష్యంగా చేసుకోని భిన్నరుపాలలో తన పోరాటపంథాను కొనసాగిస్తూ,ముందుగా అతని ముదిరాజ్ సామాజికవర్గాన్ని చైతన్యపరుస్తూనే బీసీ సబ్బండ జాతులకోసం తన నాయకత్వంలో ప్రత్యేకశైలితో పోరాటపటిమను చూపడం ఆయనకే చెల్లిందని చెప్పవచ్చు.ఉమ్మడి పాలమూరుజిల్లా ప్రస్తుత వనపర్తి జిల్లాలోని గణపురం మండలానికి చెందిన ఒక మారుమూలగ్రామంలో వ్యవసాయదార కుటుంబానికిచెందిన శివ విద్యార్థిదశ నుండియే పోరాటాలపట్ల ఆకర్షితుడై నాయకత్వలక్షణాలను అలవర్చుకుని ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ,తర్వాత హైదరాబాద్ లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చేరి ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొంటూ,విద్యార్థినాయకుడుగా తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో క్రియాశీలకపాత్ర పోషించాడు.ఆల్ ఇండియా ఓబిసి విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ సమస్యల పరిష్కారమార్గాలకోసం పోరాటాలు చేస్తూ,పలు సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొనడం జరుగుతుంది.

జాతి నిర్మాణంలో తనపాత్ర...!

2009లో అప్పటి ముఖ్యమంత్రి డా.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల పోరాటాల ఫలితంగా, వారికి విద్య,ఉద్యోగాలలో తీవ్రనష్టం వాటిల్లుతున్నదని 15 జీవోను తెస్తూ ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏలోకి చేర్చితే న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో కోర్టులచుట్టూ తిరిగి చివరికి బీసీ కమిషన్ వద్దకు చేరింది.ఇన్ని సంవత్సరాల నుండి
విద్యా,ఉద్యోగ,రాజకీయ,సామాజికరంగాలలో ఎదుర్కొంటున్న అన్యాయాలను వెలుగులోకి తెచ్చేందుకు "ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర" చేపట్టడం,చెరువుల ఆక్రమణ,చేపల పెంపకంలో అన్యాయం,ముదిరాజుల గ్రామ బహిష్కరణలపై స్పందిస్తూ పోరాటాలు గావించడం,కొర్వి కృష్ణస్వామి, నెల్లీ లక్ష్మీనారాయణ,డా.బాలకిష్టయ్య,కామ్రేడ్ కేవల్ కిషన్,ఎర్ర సత్యం,తెలంగాణ మలిదశఉద్యమ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజులాంటి మహనీయులను ఎప్పటికప్పుడు స్మరించుకుంటూ వారిచరిత్రను ప్రజలకు తెలిసేవిదంగా కార్యక్రమాలు చేస్తూ,ప్రభుత్వం దృష్టికి తేవడం,అందులో భాగంగానే తెలంగాణ బందూక్,ప్రజావీరుడు పండుగ సాయన్న వర్ధంతిసందర్భంగా పాలమూరు యూనివర్సిటీ వేదికగా ఏర్పాటుచేసిన "రన్ ఫర్ సెల్ఫ్ రెస్పెక్ట్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం,మేధావులచే సెమినార్,చర్చ కార్యక్రమాలు చేపట్టి పుస్తకాలు తేవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

బీసీ ఉద్యమాలలో తనపాత్ర...!

రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం,
సామాజిక న్యాయం జరగాలని హామీ ఇస్తుందని,అయితే దేశంలో అత్యధిక జనాభాకలిగి,దేశ సంపదసృష్టిలో కీలకపాత్ర పోషిస్తున్న బీసీ (ఇతర వెనుకబడిన వర్గాలు)లకు ఈ రాజ్యాంగ హామీలు ఎందుకు అమలుకు నోచుకోలేకపోతున్నాయని ప్రశ్నిస్తూనే పలు కార్యక్రమాలు చేపట్టడం,బీసీల రిజర్వేషన్ గురించి పట్టించుకోకుండా కేంద్రప్రభుత్వం రాత్రికిరాత్రియే ఎవ్వరు అడగకున్న ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ తేవడంతో దానిని వ్యతిరేఖిస్తూ వివిధ దినపత్రికలకు వ్యాసాలు లిఖించడం,పలు టెలివిజన్ నిర్వహించే చర్చకార్యక్రమాలలో పాల్గొని తన విశ్లేషణాత్మకమైన సందేశాన్ని ఇవ్వడం,కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా,ఉద్యోగ,స్థానికసంస్థల్లో అమలుచేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్





సభలో ఎన్నికలకు ముందు ఘనంగా ప్రకటించిన హామీని ఇప్పటివరకు అధికారికంగా కార్యరూపం దాల్చలేదని నిరసనకార్యక్రమాలు చేస్తూనే,ఓటుయొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ "మనఓటు మనకే వేసుకుని- మనల్ని మనమే పాలించుకోవాలని" పలు కార్యక్రమాలు నిర్వహించి సామాజికమాధ్యమాల ద్వారా అందరికీ తెలిసేవిధంగా విస్తరిస్తూ నూతనఒరవడికి
నాందిపలుకుతున్నారు.బీసీల రాజ్యాధికారంలో భాగంగా "మేమంతో-మాకంత" అంటూ పలు ఉద్యమాలకు శ్రీకారంచుట్టి ప్రజల్లో చైతన్యజ్వాలలు రగిలుస్తున్నారు.కుల జనగణన చేస్తే జనాభా ప్రాతిపదికన వివిధ బీసీకులాలకు స్థానికసంస్థలలో రిజర్వేషన్ దక్కి రాజ్యాధికారంలో అవకాశాలు వచ్చి విబిన్నకులాలు ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాలలో నిలదొక్కుకోవడానికి అవకాశం లభిస్తుందనిదలచి,వెంటనే కేంద్రప్రభుత్వం కుల జనగణన చేపట్టాలని బీసీసంఘాలతో నేరుగా ఢిల్లీకి వెళ్లి అక్కడ కేంద్రమంత్రివర్గాన్ని,వివిధపార్టీల నాయకులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం,జంతర్ మంతర్ లో పలుమార్లు ధర్నా కార్యక్రమాలు చేపట్టి అరెస్టైన సందర్భాలెన్నో ఉన్నాయి.అంతేకాకుండా 18 రోజులపాటు హైదరాబాద్ కేంద్రంలో నిరాహార దీక్షచేసి అరెస్టయిన దాఖలాలు చూడవచ్చు.తన వాక్ చాతుర్యంతో బీసీల అభ్యున్నతికి అనునిత్యం ఏదోఒక కార్యక్రమం నిర్వహిస్తూ బీసీల చైతన్యంలో తనవంతు కృషిచేస్తూ ప్రజలమన్నలను పొందుతున్నారు.

సామాజిక ఉద్యమాలలో తనబాట..!

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకపాత్ర పోషించి,హైదరాబాద్ కేంద్రీయవిశ్వవిద్యాలయంలో భూమి ఆక్రమణకు గురైతే విద్యార్థులందరిని ఏకంచేసి దాదాపు వారం రోజులకుపైగా నిరాహారదీక్షలు,రాస్తారోకోలు,నిరసన కార్యక్రమాలు చేపట్టడంలో తనదైన పాత్ర వహించడం,తెలుగుభాష పరిరక్షణలో భాగంగా ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించడం,ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడంతోపాటు దాదాపు 200మంది విద్యార్థులతో మూడురోజులపాటు నిరాహార దీక్షలు నిర్వహించి, సీతక్కతో మార్నింగ్ వాక్ నిర్వహించడం అప్పట్లో రాష్ట్రంలో చర్చనీయాంశమయ్యిందని చెప్పడంలో ఎలాంటి అబద్ధంలేదు.అంతేగకుండా దేశంలో ఎక్కడైనా ఎవ్వరికైనా అన్యాయం జరిగితే తన సామాజికభాధ్యతో స్పందిస్తూ భిన్నరూపాలలో నిరసన కార్యక్రమాలు చేయడం,ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ ఆర్గనైజెషన్స్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ,పలు ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ ఎంతోమంది మన్ననలు పొందడమే గాకుండా సమాజసేవ నేపథ్యంలో "ఫ్రైడ్ అఫ్ తెలంగాణ అచీవ్మెంట్ అవార్డు"తో సత్కరించబడటం పలువురికి ఆదర్శనీయమని చెప్పకతప్పదు.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయపరిణామాల దృష్ట్యా,వివిధ రాజకీయపార్టీల మధ్య జరుగుతున్న సంఘర్షణ,వారు అనుసరించే ఎత్తుగడలను అంచనా వేసి,మనమెందుకు చట్టసభలలోకి వెళ్ళవద్దు ? రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకొని రాజకీయంగానే తనసేవలు అందించాలని దలచి,ఎప్పటికప్పుడు ప్రజాసమస్యలపై స్పందిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా,రాష్ట్రంలోని విబిన్న రాజకీయపార్టీల దృష్టికి వెళ్లడం తనకే చెల్లిందని చెప్పవచ్చు.అలాగే తనకున్న పరిచయాలు,మేధాశక్తిని ఉపయోగించి పోరాటస్ఫూర్తితో,ప్రణాళికాయుతంగా చాపకిందినీరుల తనబలగాన్ని పెంచుకుంటున్నారనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఇప్పటికే కొన్నిపార్టీలు అవకాశాలు ఇస్తామని తెలియజేసినప్పటికీ సరైన ప్లాట్ ఫామ్ మరియు సమయం కోసం వేచిచూస్తూ ముందుకు సాగుతుండడం గమనార్హం.అంటే నాయకుడిగా ఎదగాలంటే డబ్బియే ప్రాధాన్యతకాదని పట్టుదలతో ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యమే అంటూ నిరూపిస్తూ వస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ రాజకీయాలలోకి యువత రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తన లక్ష్యాన్నికనుగుణంగా కార్యసాధన చూస్తుంటే ఎప్పటికైనా తాను అనుకున్నది సాధిస్తారనే నమ్మకం కలుగకమానదు.రాజ్యాంగంపై అవగాహన ఉండి,ధైర్యంతో ఎప్పటికప్పుడు ప్రజాసమస్యలపై పోరాటంచేస్తూ,కులాలకతీతంగా సబ్బండవర్గాల వారికి అండగానిలిచి భరోసానిచ్చే శివముదిరాజ్ లాంటి యువత చట్టసభలలోకి వచ్చి ప్రజలకు సేవచేయాలని ఆశిద్దాం.

## జన్మించిన నాలుగు రోజులకే శిశువు మృతి

కామారెడ్డి టౌన్ జనవరి 22( ప్రజా జ్యోతి)
జన్మించిన నాలుగు రోజులకే శిశువు మృతి, ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామానికి చెందిన గంగ జమున అనే గర్భిణి ఈనెల 19వ తేదీన ప్రసవం కోసం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరింది, వైద్య పరీక్షలు అనంతరం సాయంత్రం మగ శిశువుకు జన్మనిచ్చింది, అయితే శిశువు బరువు తక్కువ ఉండడంతో చిన్నపిల్లల వైద్యుడు మగ శిశువుని అబ్జర్వేషన్లు ఉంచారు. కానీ రెండు రోజులపాటు పట్టించకపోవడంతో ఆరోగ్యం క్షీణించి, ఎన్నిసార్లు డాక్టర్ను సంప్రదించిన ఎలాంటి విషయం చెప్పడం లేదని. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఓ ప్రైవేట్ పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు, అక్కడికి వెళ్ళగానే శిశువు చనిపోయిండు అని చెప్పడంతో బంధువులు ఒక్కసారి అవాక్కయ్యారు. శిశువును తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను ప్రశ్నించగా ఇలాంటి సమాధానం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువు మృతి పై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరడ్డెంట్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటు చేసుకుందని, బంధువులు శిశువును ప్రైవేట్ ఆస్పత్రికి ఇసుక పోవడం వలనే మృతి చెందినట్లు తెలిపారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



రామారెడ్డి జనవరి 22 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం ఇసనపల్లి గ్రామంలో గురువారం ఫార్మర్ రిజిస్ట్రీ( రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ) గ్రామ పంచాయతీ నందు నిర్వహించబడింది.రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కి తీసుకు రావలసినవి. 1.ఆధార్ కార్డ్ 2. పట్టా పాస్ బుక్, 3.ఆధార్ కి లింక్ ఉన్న ఫోన్ తీసుకురాగలరు.
ఇంతకు ముందు చేయించుకున్న రైతులు ప్రస్తుతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అవసరం లేదు అని ఏఈఓ రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కారు పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

### ఎస్. ఐ ఆంజనేయులు

గాంధారి, జనవరి 22 (ప్రజాజ్యోతి)
గత పది రోజుల క్రితం గాంధారి మండలంలోని మర్లకుంట తండాకు చెందిన భూక్యా రాజేందర్ తన కూతురు భూక్య నందిని (20) మిస్ అయిందని కేసు నమోదు అయ్యింది. కేసు దర్యాప్తులో భాగంగా, బాణాపూర్ మదలువాయి తండాకు చెందిన సూర్య వర్ధన్?తో ప్రేమలో ఉన్న నందిని పై మిస్సింగ్ కేసు ఉన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గురువారం సాయంత్రం గాంధారి పోలీస్ స్టేషన్ కి వెళ్తుండగా, వారు వచ్చిన కారు ను అడ్డగించి, కారు అద్దాలు ధ్వంసం చేసి, వారిని కొట్టడానికి ప్రయత్నించారు.ఈ ఘటనపై నందిని తల్లిదండ్రులు మరియు వారి బంధువులపై కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.



# జిల్లాలో డ్వాక్రా సంఘాలకు రూ. 727.30 కోట్ల రుణాలు అందించాం....

**-ప్రతి మండల సమాఖ్యకు ఒక బస్సు కేటాయింపు**

**-అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి.....**



**నాగిరెడ్డిపేట్,జనవరి22(ప్రజాజ్యోతి):**
జిల్లాలో డ్వాక్రా సంఘాల మహిళలకు రూ. 727.30 కోట్ల రుణాలు అందించాంమని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రామాల్లో సంఘాల పనితీరు, సంస్థలు ఏ విధంగా బలోపేతం చేయాలన్న మెళుకులవపై జరుగుతున్న శిక్షణను ఆమె పర్యవేక్షించారు.అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 14,359 మహిళా సంఘాలకు గాను 789.13 కోట్ల రుణ లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 9వేల 199 మహిళా సంఘాలకు 729.30 కోట్ల రుణాలు అందించి 92 శాతం రుణ లక్ష్యాన్ని చేరుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి స్థాయిలో రుణాలు అందించి లక్ష్యాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.మండల సమాఖ్య కు 11 లక్షల నిధులతో గ్రామంలోని మహిళ సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడానికి నాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకానికి ద్వారా కొనుగోలు చేసి అందజేస్తామని తెలిపారు.

మహిళా సమాఖ్య ద్వారా ఆర్టీసీ బస్సులు

జిల్లాలోని 22 మండలాల్లోని మండల సమాఖ్యల ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేస్తున్నామని,అందుకు ప్రభుత్వం రూ.30 లక్షల సమాఖ్య ఖాతాలో జమ చేసిందని,మరో ఏడు లక్షల మండల సమాఖ్య నిధులతో ప్రతి మండలానికి ఒక బస్సు కొనుగోలు చేయనున్నట్టు ఆమె తెలిపారు.ఈ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇస్తామని,ప్రతి బస్సుపై ఆర్టీసీ నెలకు రూ.70 వేల అద్దె చెల్లిస్తుందని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల ద్వారా గ్రామ సంఘాలకు 4.92 కోట్ల ఆదాయం

జిల్లాలో ఈ వానాకాలం సీజన్ లో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 179 దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 4 కోట్ల 92 లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుందని ఆమె తెలిపారు.త్వరలో గ్రామ సంఘాల ఖాతాలో ప్రభుత్వం జమచేస్తుందని స్పష్టం చేశారు. కాగా జిల్లాలో 179 కొనుగోలు కేంద్రాల ద్వారా 35,002 రైతుల నుండి 15 లక్షల,36 వేల 630 క్వింటాళ్ల దాన్యం సేకరించామన్నారు. సేకరించిన ధాన్యానికి 367.04 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. తద్వారా గ్రామ సంఘాలకు ఆదాయం లభించడంతో గ్రామ సంఘాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆమె వెంట డిపిఎం ఐబి శ్రీనివాస్, ఏపిఎం రామనారాయణ గౌడ్,మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత,సీసీలు ఉన్నారు.

# ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

## ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్

**కామారెడ్డి టౌన్ జనవరి 22 -(ప్రజా జ్యోతి)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజిఎన?ర?జిఎ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఉద్యమంలో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏ ఐ సి సి కార్యదర్శి సచిన్ సావంత్ మీడియా సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ,
మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య భావన నుంచే పుట్టిన ఎంజిఎన?ర?జిఎ చట్టంగ్రామీణ కూలీలకు జీవనాధారంగా మారిందనిఈ చట్టాన్ని బలహీనపరచే ఏ ప్రయత్నమైనా కాంగ్రెస్ పార్టీతీవ్రంగావ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఎంజిఎన?ర?జిఎ స్థానంలో తీసుకొచ్చినవికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ ( బివి రాంజి)" చట్టంగాంధీజీ ఆశయాలకు విరుద్ధమనిగ్రామీణ కూలీల హక్కులను కత్తిరించే విధంగా ఉందనిఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి అనేది దయ కాదు -- హక్కు.కూలీల చెమటకు గౌరవం ఇచ్చిన మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సచిన్ సావంత్ అన్నారు.పంచాయతీల అధికారాలను హరిస్తూగ్రామీణ స్వయం పాలనను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలుప్రజాస్వామ్యానికి ముప్పుగా మారాయని ఆయన ఆందోళన




వ్యక్తం చేశారు. ఎంజిఎన?ర?జిఎ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలి డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, కైలాస్ శ్రీనివాసరావు ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 22**
ఇందల్వాయి మండల కేంద్రంలోని
ఏసంగి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిఆర?స్ నాయకులు నిరసన. యాసంగి రైతు భరోసా విధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర?స్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర?స్ రాష్ట్ర నాయకులు పాశంకుమార్ మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు మానుకొని వెంటనే రైతు భరోసా అందించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల ఖాతాలో టిక్ టిక్ మనీ పడేదని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు పొలాలు వేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు రైతును పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్ర నాయకులు అన్నారు నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి రైతు భరోసా నిధులు అందకపోవడం బాధాకరమని కుమార్ అన్నారు రైతుల పట్ల తక్షణమే శ్రద్ధ చూపాలని రైతు లేనిదే ఏ ప్రభుత్వం లేదని వారు స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సుధాకర్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే మనమంతా బాగుంటాం రైతులను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఏసంగి రైతు భరోసాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేందర్ రఘుపతి రెడ్డి ముత్యం గంగా ప్రసాద్ టిఆర?స్ నాయకులు కాశిరాం సీనియర్ టిఆర?స్ నాయకులు నామాల గంగాధర్ కుమ్మరి మోహన్ విక్కయ సాయిలు వచ్చే సాయిలు సూకురు రాజయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు



## మహిళా శక్తీ భవనం కొరకు స్థలం కేటాయించాలి



**నాగిరెడ్డిపేట్,జనవరి22(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామంలోమహిళా శక్తీ భవనం కొరకు స్థలం కేటాయించాలని అక్కంపల్లి మహిళా గ్రామా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇంచార్జి తహాశీల్దార్ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు.ప్రభుత్వం ప్రతి గ్రామంలో 200 గజాల స్థలం మహిళా శక్తీ భవనం నిర్మించాలని తెలుపడంతోగ్రామంలో ఖాళీగా ఉన్న 95/1 సర్వే నంబర్ లోని స్థలం కేటాయించాలని గ్రామంలోని గ్రామా సంఘ సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేసి తహాశీల్దార్ కు అందజేశారు.

## ఎస్సైని సన్మానించిన సర్పంచ్




**నాగిరెడ్డిపేట్,జనవరి22(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామ సర్పంచ్ భూమా యాదాగౌడ్ గురువారం ఎస్సై భార్గవ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పిస్తూ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఏమైనా సంఘటనలు జరిగితే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఆయన వెంట ఉపసర్పంచ్ అభిషేక్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

రెంజల్, జనవరి 22(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వీరన్న గుట్ట గ్రామంలో గల అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఒక పేదవాడి కల సొంతింటి నిర్మాణం. ఆ కల కలలాగే మిగిలిపోకుండా ఆ కలను సహకారం చేసే దిశగా ఇప్పుడున్నటువంటి ప్రజా ప్రభుత్వం ఒక క్రమశిక్షణతో పని చేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో రఫీక్, సర్పంచ్ మాదవిసాయిలు, కార్యదర్శి వెంకటరమణ,దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్, మాజీ సర్పంచ్ వినోద్, బన్సీ నాయక్,మల్లేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పర్మిషన్ లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### సిరికొండ తహసిల్దార్ రవీందర్ రావు హెచ్చరిక

నిజామాబాద్ రూరల్: జనవరి, 22 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుపెట్టుకుని అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహసిల్దార్ రవీందర్ రావు హెచ్చరించారు.
మండల పరిధిలో కొందరు అక్రమ దళారులు పేద లబ్ధిదారుల పేర్లను దుర్వినియోగం చేస్తూ, ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుక పాయింట్లకు ట్రాక్టర్లతో వెళ్లి భారీగా ఇసుక తరలిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయ నష్టం వాటిల్లడంతో పాటు సహజ వనరులపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి లబ్ధిదారుడు ముందుగా గ్రామ కార్యదర్శికి అవసరమైన పత్రాలు సమర్పించి, తహసిల్దార్ కార్యాలయం నుంచి అధికారిక ఇసుక పర్మిషన్ పొందిన తరువాత మాత్రమే నిర్ణీత పరిమాణంలో ఇసుక రవాణా చేయాలన్నారు.
ఈ నిబంధనలను విస్మరించి పర్మిషన్ లేకుండా ఇసుక పాయింట్లకు వెళ్లిన ట్రాక్టర్లను సీజ్ చేసి, డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేస్తామని



తహసిల్దార్ స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

# సీసీ రవి జన్మదిన వేడుకలు.



**కమ్మర్ పల్లి జనవరి 22,ప్రజా జ్యోతి**
కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ మహిళా సమాఖ్య సంఘాల సీసీ కో ఆర్డినేటర్ అడెల్లి రవి జన్మదినం సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బట్టల సతీష్ కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. చేస్తున్న ఉద్యోగం లో సమాజానికి సేవలందిస్తూ మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సెర్ప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన క్రీడోత్సవాలు



**మెండోరా:జనవరి/22 (ప్రజా జ్యోతి)**
మెండోరా మండల కేంద్రంలోని పోచంపాడు గ్రామపంచాయతీ పరిధిలో 2025- 26 సీఎం కప్ క్రీడల పోటీల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు గురువారం జడ్పిహెచ?స్ పోచంపాడు పాఠశాలలో కబడ్డీ మరియు వాలీబాల్ కోకో పోటీలను సర్పంచ్ మాధురి రాజు, అధ్యక్షతన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రొద్దుటూరు మమత ,పంచాయతీ సెక్రెటరీ భోజన్న, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్. పెగడ నరేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పోటీలను నిర్వహించడం జరిగింది.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఏఎస్సై నరేందర్

**కమ్మర్ పల్లి జనవరి 22 ప్రజా జ్యోతి.**
కమ్మర్?పల్లి మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఏఎస? నరేందర్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,అలా చేస్తే తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు.ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు.అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని,వాహన వేగాన్ని నియంత్రిస్తూ జాగ్రత్తగా నడపాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం అధికమని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి హరిక ఉప సర్పంచ్ అశోక్ పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నీటి కొరతపై ఫిర్యాదు.. స్పందించిన గ్రామ సర్పంచ్



**మెండోరా: జనవరి/22 (ప్రజా జ్యోతి)**
మెండోరా మండల కేంద్రంలో గల ఒక కాలనీలో నీటి కొరత తీవ్రంగా ఉందని స్థానికులు గ్రామ సర్పంచ్ అయిన బుట్టడి ప్రమోద్ కుమార్ కు ,తెలుపగా వెంటనే స్పందించి కాలనీలో నిరుపయోగంగా ఉన్నటువంటి ట్యాంక్ దగ్గర కొత్త బోర్? వేయించారు.
కొత్త బోర్ ఏర్పాటుతో కాలనీ వాసులకు నీటి సమస్యకు ఉపశమనం కలిగిందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, వార్డు సభ్యుడు రాజు, సెక్రటరీ రాజ్ కుమార్,కారోబార్ చిరంజీవి పాల్గొన్నారు.

# అర్హులైన వారికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.యస్)

**మెండోరా: జనవరి/22 (ప్రజా జ్యోతి)**
మెండోరా మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎంపీడీవో లక్ష్మణ్ పంచాయతీ సెక్రటరీలతో మీటింగ్ ను ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి. ఎస్) అంటే ఇంట్లో కుటుంబ పెద్ద యజమాని మరణించినట్లయితే ఆ కుటుంబంలోని భార్యకి/భర్తకి/ పిల్లలకి 20వేల రూపాయలు ఈ పతాకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇందులో 01.04.2017 తరువాత మరణించినట్లయితేన ,వారి కుటుంబంలోని వారు ఈ అప్లికేషన్ చేసుకోవడానికి అర్హులని తెలిపారు .ఈ అప్లికేషన్ ఫారంలు గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఆఫీసులలో అందుబాటులో ఉంటాయని ఆయన సూచించారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీలోని కార్యదర్శి, మండల ఆఫీసులలో తెలుసుకోవచ్చని అయన తెలిపారు.



# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్



ధర్పల్లి :జనవరి /22 (ప్రజా జ్యోతి)
ధర్పల్లిలో గల ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ధర్పల్లి లొగల ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరైనవిగా వంటలు చేసి అందిస్తున్నారా అని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ వంటల ఏజెన్సీ వారి దగ్గరికి వెళ్లి వాళ్ళు వండిన అన్నము కూరలు ఎలా ఉన్నాయని తిని సంతృప్తిని వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి పౌరులు ఈ పౌరులే దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళు వారికి సరైన పౌష్టికాహారం అందించడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఆయన అన్నారు ఏజెన్సీ వారు కక్కుర్తి పడకుండా మెనూ ప్రకారం వంటలు చేసి అందించాలని ఆయన వారిని కోరారు.
ఆయనతోపాటు ఎంఈఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాపోటీలు

**ఆర్మూర్,జనవరి 22(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్,బార్ అసోసియేషన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో 26 జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీల నిర్వహణ లో భాగంగా క్యారామ్ క్రీడా ను ప్రారంభించారు.పోటీలా ప్రారంభనికి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి ,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ,సీనియర్ న్యాయవాది భూపతి రెడ్డి ,బార్ అసోసియేషన్ ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు గటడి ఆనంద్.అలాగే న్యాయవాదులు పాల్గొన్నారు.

